ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 143 | పేజీలు: 6 | వెల: రూ.3/- | మంగళవారం 1 సెప్టెంబర్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# యుద్ధం మానవాళిని వెనక్కి నెడుతోంది



**దానికి ముగింపు పలకాల్సిన సమయం వచ్చింది**

**పుతిన్‌కు స్పష్టం చేసిన మోదీ**

**షాంఘై సహకార సంస్థ సదస్సు సందర్భంగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భారత ప్రధాని మోదీ భేటీ**

**యుద్ధానికి ముగింపు పలకాల్సిన సమయం వచ్చిందని స్పష్టీకరణ**

**భారత్ శాంతివైపే ఉంటుందని కీలక వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ, ఆగస్ట్31 (ప్రభాత ఉదయం)**

ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికి శాంతి వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఉందని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. కిర్గిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో జరుగుతున్న 26వ షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (రాజూ) సదస్సు సందర్భంగా సోమవారం రోజు మోదీ, పుతిన్ ద్వైపాక్షిక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు తొలుత ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. అనంతరం భారత్- రష్యా సంబంధాలు, ఉక్రెయిన్ సంక్షోభం సహా పలు అంతర్జాతీయ అంశాలపై చర్చించారు. ఈ నేపథ్యంలోనే పుతిన్‌తో భేటీలో ఉక్రెయిన్‌తో యుద్ధం గురించి భారత్ వైఖరిని మోదీ వివరించారు. 'యుద్ధం గడిపే ప్రతి రోజూ మానవాళిని వెనక్కి నెడుతోంది. అదే శాంతి దిశగా వేసే ప్రతి అడుగు మానవాళిలో ..మిగతా 2లో

# పదేళ్లలో చేయలేనిది రెండేళ్లలో చేశాం

**రాష్ట్రాన్ని మూడు విభాగాలుగా విభజించి అభివృద్ధి చేస్తున్నాం : రేవంత్ రెడ్డి**

**అంబర్‌పేట-మూసారాంబాగ్ మధ్య హైలెవల్ బ్రిడ్జిని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి**

**సెప్టెంబర్ 6లోపు కేసీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్**

**నగరంలో ఏడాదిలోపు లక్ష ఇందిరమ్మ ఫ్లాట్లు కట్టించి ఆడబిడ్డలకు ఇస్తామని హామీ**

**మూసీ నదిపై నిర్మించిన హైలెవల్ బ్రిడ్జిని ప్రారంభించిన సీఎం**



**హైదరాబాద్, ఆగస్ట్31 (ప్రభాత ఉదయం)**

విద్య, ఉపాధి అవకాశాలకు హైదరాబాద్ ఆశ్రయమిచ్చిందని, అన్ని పరిశ్రమలు హైదరాబాద్‌కు వచ్చినందునే రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రణాళికబద్ధంగా రాష్ట్రంలో మౌలిక వసతులు అభివృద్ధి చేస్తున్నామని, రాష్ట్రాన్ని మూడు విభాగాలుగా విభజించి అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు.

అంబర్‌పేట-మూసారాంబాగ్ మధ్య మూసీ నదిపై నిర్మించిన హైలెవల్ బ్రిడ్జిని సాయంత్రం సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వీహెచ్, ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం అంబర్‌పేటలోని స్పోర్ట్స్ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో సీఎం పాల్గొన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ, మల్కాజ్‌గిరి, సైబరాబాద్ కార్పొరేషన్ల కొత్త లోగోలను సీఎం ఆవిష్కరించారు.

డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు కట్టించారా? : రాష్ట్ర అభివృద్ధి కోసమే తెలంగాణ రైజింగ్ విజన్-2047 పాలసీని తీసుకొచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు. వరదల్లో మూసీ వంతెన కొట్టుకుపోయినా అప్పటి ప్రభుత్వం సహాయం చేయలేదని రేవంత్ రెడ్డి ఆరోపించారు. పదేళ్లు అధికారంలో ఉన్న వాళ్లు ఎందుకు వంతెన నిర్మించలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలన వచ్చిన రెండేళ్లలోనే బ్రిడ్జి నిర్మించి ప్రారంభించామని తెలిపారు. అప్పులు, అవినీతి తప్ప కేసీఆర్ హయాంలో చెప్పుకునేందుకు ఏముందని రేవంత్ రెడ్డి విమర్శించారు. "కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్లలోనే రూ.8 లక్షల కోట్ల అప్పు చేశారు. రూ.70 వేల కోట్ల రాష్ట్ర అప్పును రూ.8.10 లక్షల కోట్లకు ..మిగతా 2లో



తెలంగాణలో రైల్వేల

# అభివృద్ధికి చర్యలు

**మహబూబ్‌నగర్‌లో ఆధునీకరణ పనులు పరిశీలించిన కిషన్ రెడ్డి**

**మహబూబ్‌నగర్, ఆగస్ట్31 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాష్ట్రంలోని రైల్వేల అభివృద్ధికి అంకితభావంతో తాము పనిచేస్తున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానిం చారు. కొత్త రైల్వే ట్రాక్‌లు, వాటిని ఉన్నతీకరణ చేసే విధంగా పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో ఆధునికీకరణ పనులు కొనసాగుతున్న రైల్వేస్టేషన్ పనులను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణసోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. మహబూబ్‌నగర్‌ను రైల్వేహాబ్‌గా మారుస్తున్నామని వెల్లడించారు. 5 వందేభారత్ రైళ్లను కేంద్రప్రభుత్వం తెలంగాణకు ..మిగతా 2లో



ధరణి కన్నా దరిద్రంగా

# భూభారతి

**22ఏతో ప్రజలను కాల్చుకు తింటున్నారు**

**ఇబ్బంది పడుతున్న దాదాపు 50 లక్షల మంది**

**సిద్దిపేట ఆర్డీవో కార్యాలయం వద్ద బిజెపి ధర్నా**

**సిద్ధిపేట, ఆగస్ట్31 (ప్రభాత ఉదయం)**

భూమి వివరాల కోసం బీఆర్ఎస్ హయాంలో తీసుకొచ్చిన ధరణి కంటే. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి ఇంకా దరిద్రంగా ఉందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మండిపడ్డారు. 22 ఏ తో దాదాపు 50 లక్షల మంది ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 22 ఏ జీవో రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిద్ధిపేట ఆర్డీఓ కార్యాలయం ఎదుట బీజేపీ మహాధర్నా నిర్వహించింది. ఈ ధర్నాలో మెదక ఎంపీ రఘునందన్ రావుతో కలిసి రామచంద్రరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ బీజేపీ చీఫ్ మాట్లాడుతూ ప్రభుత్వం అర్థం లేని విధానాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తప జరిగిందని ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి ఒపకున్నారని గుర్తు చేశారు. తపను మాత్రం ..మిగతా 2లో



రేవంత్ రెడ్డిపై

# హరీశ్ రావు ఫైర్

**ఏపీలో వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభం**

**వెలిగొండకు కృష్ణా జలాల తరలింపుపై రేవంత్ ప్రభుత్వంపై హరీశ్ రావు విమర్శలు**

**తెలంగాణ ప్రాజెక్టులు ఎండిపోతున్నా ఏపీకి నీళ్లు ఇస్తున్నారని ఆరోపణ**

**రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో ముఖ్యమంత్రి రేవంత్ విఫలమయ్యారని ధ్వజం**

**హైదరాబాద్, ఆగస్ట్31 (ప్రభాత ఉదయం)**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీశ్ రావు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృష్ణా జలాలను అక్రమంగా తరలిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం ప్రేక్షకపాత్ర పోషించడం తెలంగాణ ప్రయోజనాలకు ..మిగతా 2లో

# 'పుట్టింటి నుంచే బయటకు పంపారు'

## సభలో బోరున విలపించిన కవిత


**బీఆర్ఎస్ సస్పెన్షన్‌పై భావోద్వేగానికి గురైన కవిత**

**సభలో కన్నీటి పర్యంతమైన కవిత**

**"కవిత సీఎం" అంటూ కార్యకర్తల నినాదాలు**

**కొత్త పార్టీ పెట్టడానికి కారణాలు వివరించిన కవిత**

**తీహార్ జైలుకు పంపిన వారికి ఎన్నికల్లో సమాధానమిస్తామని ప్రతిన**



**హైదరాబాద్, ఆగస్ట్31 (ప్రభాత ఉదయం)**

బీఆర్ఎస్ నుంచి తనను సస్పెండ్ చేయడంపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత భావోద్వేగానికి గురయ్యారు. పార్టీ కోసం తనను జైలుకు పంపారని పెద్ద నాయకులే చెప్పారని గుర్తు చేశారు. ఆ తర్వాత అదే పార్టీ నుంచి తనను బయటకు పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. "నాతో ఎందుకు ఇలా చేయాలి?" అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. నిజామాబాద్‌లో నిర్వహించిన తన పార్టీ పాంచ జన్య సభలో కవిత మాట్లాడారు. సొంతంగా పార్టీ పెట్టిన తర్వాత తొలిసారి నిజామాబాద్ గడ్డపై అడుగుపెట్టిన ఆమె.. బీఆర్ఎస్ తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. కన్నీళ్లు పెట్టుకున్నంత మాత్రాన తాను పిరికిదాన్ని కాదన్నారు. అవి ..మిగతా 2లో

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఫెర్టిలిటీ సేవలు

**ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ** 2

# పదేళ్లలో చేయలేనిది రెండేళ్లలో చేశాం

**మొదటి పేజీ తరువాయి...**

తీసుకెళ్లారు. కేసీఆర్ చేసిన అప్పులకు ఈ ప్రభుత్వం నెలకు రూ.7 వేల కోట్లు వడ్డీలు చెల్లిస్తోంది. రిటైర్ అయిన ఉద్యోగుల బకాయిలే రూ.8వేల కోట్లు పెండింగ్ పెట్టిపోయారు. జీతాలు సకాలంలో అందక ఇబ్బంది పడుతున్నామని ఉద్యోగులు మొరపెట్టుకున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు ఇస్తున్నాం. ఆర్టీసీ, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఒక్కొక్కటీ పరిష్కరించుకుంటూ వస్తున్నాం. మహిళల ఉచిత ప్రయాణానికి ఆర్టీసీకి రూ.11 వేల కోట్లు చెల్లించాం. మహిళల తరఫున ఆర్టీసీకి ప్రతినెలా మేం చెల్లింపులు చేస్తున్నాం. ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నాం" – రేవంత్ రెడ్డి, సీఎం

కేసీఆర్ రాజీనామా చేయాలి: ఎమ్మెల్యేగా కేసీఆర్ ఇప్పటివరకు రూ.1.24 కోట్ల జీతం తీసుకున్నారని, ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ కోసం ప్రభుత్వం రూ.22 కోట్లు ఖర్చు చేసిందని రేవంత్ రెడ్డి తెలిపారు. వెయ్యి రోజులుగా ఫామ్‌హౌస్‌లోనే ఉన్న వ్యక్తికి జీతభత్యాలు అవసరమా? అని ప్రశ్నించారు. పని చేయకుండా ప్రజల సొమ్ము తింటున్న ప్రతిపక్షనేత వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేయాలి.

"ఎమ్మెల్యేగా కేసీఆర్ ఇప్పటివరకు రూ.1.24 కోట్ల జీతం తీసుకున్నారు. ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ కోసం ప్రభుత్వం రూ.22 కోట్లు ఖర్చు చేసింది. వెయ్యి రోజుల్లో రూ.22 కోట్ల ప్రజల సొమ్మును కేసీఆర్ తీసుకున్నారు. రూ.22 కోట్ల ప్రజల సొమ్ము తిన్న వ్యక్తి ఒక్కనాడు కూడా ప్రజల కోసం బయటికి రాలేదు. బంధువులు చనిపోతే వెళ్తారు, మనవడి కోసం ఆస్పత్రికి వెళ్తారు కానీ ప్రజల కోసం ఏనాడు బయటికి రాలేదు. అంతకు ముందు సీఎంగా కేసీఆర్, ఆయన కుటుంబం వేల కోట్లు తిన్నారు. అసెంబ్లీకి రాని, ప్రజలను కలవని ఎమ్మెల్యేకు ప్రభుత్వ సొమ్ము తినే అర్హత ఉందా?. వెయ్యి రోజులుగా ఫామ్‌హౌస్‌లోనే ఉన్న వ్యక్తికి జీతభత్యాలు అవసరమా?. పని చేయకుండా ప్రజల సొమ్ము తింటున్న ప్రతిపక్షనేత వెంటనే రాజీనామా చేయాలి. సెప్టెంబర్ 6వ తేదీలోపు కేసీఆర్ రాజీనామా చేయాలి.. ప్రభుత్వ సొమ్ము తిరిగి చెల్లించాలి" – రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

విల్లాలు, ఫామ్‌హౌస్‌లు కట్టుకోలేదు : బీఆర్ఎస్ హయాంలో అంబర్‌పేట్‌లో డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు కట్టించారా? అని నిలదీశారు. బీఆర్ఎస్ హయాంలో ఎక్కడా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టలేదని, ఇళ్లు కట్టినా పేదలకు ఇవ్వలేదని దళారులకు ఇచ్చారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంబర్‌పేటలో పదెకరాల్లో ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తోందని రేవంత్ రెడ్డి తెలిపారు. బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు చెరువు లేకుండా బతుకమ్మకుంటను చెరబట్టారని విమర్శించారు. ఆక్రమణలు తొలగించి బతుకమ్మకుంటను మళ్లీ ఆడబిడ్డలకు బహుమతిగా ఇచ్చామని, దీనిని మళ్లీ చెరబట్టేందుకు సుధాకర్‌రెడ్డి అనే వ్యక్తి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. బతుకమ్మకుంటను కబ్జా చేసిన సుధాకర్‌రెడ్డి వెనుక ఉన్నదెవరో ఆలోచించాలని కోరారు. చెరువుల్లో ఆక్రమణలు తొలగిస్తున్నామే తప్ప వాటిలో విల్లాలు, ఫామ్‌హౌస్‌లు తాము కట్టుకోలేదని వెల్లడించారు.

"వెయ్యి రోజుల్లో రైతుల కోసం రూ.1.70 లక్షల రైతుల కోసం ఖర్చు చేశాం. అప్పులేని రైతులు తెలంగాణలోనే ఉన్నారని నీతిఆయోగ్ చెప్పింది. బతుకమ్మ చీరల్లో కూడా బీఆర్ఎస్ నేతలు కమీషన్లు తిన్నారు. మహిళలను ఆర్టీసీ అద్దె బస్సులకు యజమానులుగా చేశాం. మహిళలు తయారు చేసిన వస్తువులు అమెజాన్‌లో అమ్ముకునే అవకాశం కల్పించాం. పదేళ్లపాటు బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు రేషన్‌కార్డులు కూడా ఇవ్వలేదు. మొత్తంగా రాష్ట్రంలో 3.48 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నాం. హైదరాబాద్‌లో ఏడాదిలోపు లక్ష ఇందిరమ్మ ఫ్లాట్లు కట్టించి ఆడబిడ్డలకు ఇవ్వనున్నాం" – రేవంత్ రెడ్డి, సీఎం

తీరనున్న ట్రాఫిక్ కష్టాలు : అంబర్‌పేట–మూసారాంబాగ్ మధ్య మూసీ నదిపై ఈ 400 మీటర్ల పొడవైన హైలెవల్ బ్రిడ్జిని రూ.52 కోట్ల నిధులతో నిర్మించారు.

# ధరణి కన్నా దరిద్రంగా భూభారతి

**22ఎతో ప్రజలను కాల్చుకు తింటున్నారు**

**ఇబ్బంది పడుతున్న దాదాపు 50 లక్షల మంది**

**సిద్దిపేట ఆర్డీవో కార్యాలయం వద్ద బిజెపి ధర్నా**

**సిద్ధిపేట, ఆగస్ట్31 (ప్రభాత ఉదయం)**

భూమి వివరాల కోసం బీఆర్ఎస్ హయాంలో తీసుకొచ్చిన ధరణి కంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి ఇంకా దరిద్రంగా ఉందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మండిపడ్డారు. 22 ఏ తో దాదాపు 50 లక్షల మంది ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 22 ఏ జీవో రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిద్ధిపేట ఆర్డీఓ కార్యాలయం ఎదుట బీజేపీ మహాధర్నా నిర్వహించింది. ఈ ధర్నాలో మెదక్ ఎంపీ రఘునందన్ రావుతో కలిసి రామచంద్రరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ బీజేపీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అర్థం లేని విధానాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తప్పు జరిగిందని ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి ఒప్పుకున్నారని గుర్తు చేశారు. తప్పును మాత్రం సరిదిద్దుకోవడం లేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంలోని పెద్దలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు బీఆర్ ఎస్ అయినా.. నేడు కాంగ్రెస్ అయినా టైటిల్ మారింది తప్ప, దోపిడి విధానాలు మారలేదని వ్యంగ్యంగా అన్నారు. 03 సర్వే నెంబర్‌లో కేవలం రెండు ప్లాట్లు సమస్యల్లో ఉంటే వేలాది ఎ÷–లాట్లను నిషేధిత జాబితాలో చేర్చారని వివరించారు. అదే సర్వే నెంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు కూడా ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు మాత్రం 22 ఏ నుంచి బయటకు ఎలా వచ్చిందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 30 శాతం కమిషన్‌తో నడుస్తున్నదని ఎద్దేవా చేశారు. పేదల భూములు గుంజుకుని ప్రభుత్వం అమ్ముకుంటున్నదని విమర్శించారు. మ భూములు కాపాడండంటూ పేద రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారని చెప్పారు. 22 ఏ నిషేధిత జాబితాపై శ్వేత పత్రం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 22 ఏపై స్వతంత్ర సంస్థతో విచారణ జరపాలని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. రైతుల కోసం బీజేపీ పోరాడుతుందని స్పష్టం చేశారు. వారి కోసం జైలుకైనా వెళ్తామని పేర్కొన్నారు. అసెంబ్లీ ప్రారంభమయ్యే లోపు ప్రభుత్వం 22ఏ రద్దుపై నిర్ణయం తీసుకోవాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బీజేపీ చీఫ్ రామచందర్ రావు సూచించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతులకు, పేదలకు న్యాయం అన్నారని ఆ పార్టీ నేతలపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు. కానీ ఇప్పుడు పేదలు, రైతుల పరిస్థితి పెనంపై నుంచి పొయ్యిలో పడినట్లు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పయింది సరి చేస్తామన్నారని చెప్పారని.. కానీ పేదలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ÷ఔములు విక్రయిస్తేనే రాష్ట్రాభివృద్ధి అంటున్నారని రేవంత్ ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. భూమి విక్రయాలను గొప్పగా చెబుతున్నారని ఎద్దేవా చేశారు. 22 ఏ రైతుల భూమి మీద పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుకు కష్టం వస్తే తహశీల్దార్ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. భూభారతి తెస్తే రైతు కష్టం తీరుతుందని చెప్పారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి ఇల్లు, రెవెన్యూ మంత్రి భూములు కూడా 22 ఏలో పడ్డాయని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దరఖాస్తులు ఇప్పుడు ప్రజలకు చూపాలని డిమాండ్ చేశారు. గుంపు మేస్త్రి దరఖాస్తు బహిర్గతం చేయాలని సవాల్ విసిరారు. మీ భూములు ఏ దరఖాస్తులు లేకుండా 22 ఏలో నుంచి ఎలా తీసేస్తారని ఈ సందర్భంగా వారిని సూటిగా ప్రశ్నించారు. మరి రైతుల భూములు ఎందుకు తియడం లేదని వారిని సందేహం వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లాలో భూములు ఎవరికి తెలియకుండా మాయం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాజెక్టుల పేరిట భూములు లాక్కున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికులకు మూడు నెలలుగా జీతాలు కూడా ఇవ్వడం లేదంటూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఇక్కడి భూములు విక్రయించి.. ఆ సూట్ కేసులు ఢిల్లీకి మోస్తున్నాడని సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. ఒకో ఏడాది అయితే కాంగ్రెస్‌లో కార్యకర్తలు ఎవ్వరు ఉండరని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల భూములు నిషేధిత జాబితాలో పెట్టిన కాంగ్రెస్‌ను నిషేధించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 7వ తేదీ లోగా 22 ఏ జీవో తొలగించకపోతే అసెంబ్లీని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని ఎంపీ రఘునందన్ రావు హెచ్చరించారు.

# 'పుట్టింటి నుంచే బయటకు పంపారు'

**మొదటి పేజీ తరువాయి...**

బాధ, ఆవేశంతో వచ్చిన కన్నీళ్లని చెప్పారు.కవిత బోరున విలపించడంతో సభలో ఉన్న మహిళలు సైతం కంటతడి పెట్టుకున్నారు. కార్యకర్తలు "కవిత సీఎం.. సీఎం" అంటూ నినాదాలతో ప్రాంగణాన్ని హోరెత్తించారు.

తెలంగాణలో ఇంకా ఎన్నో మంచి పనులు చేయాల్సి ఉందని కవిత చెప్పారు. అందుకే కొత్త పార్టీ పెట్టానన్నారు. తనను పుట్టింటి నుంచి బయటకు పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఆర్నెల్లు జైలులో ఉండి వచ్చినప్పుడు పుట్టినిల్లు ఆదరించలేదన్నారు. అదే సమయంలో తన అత్తమామలు ఒక్క మాట కూడా అనకుండా కడుపులో పెట్టుకుని కన్నబిడ్డలా చూసుకున్నారని చెప్పారు.


ఏ తప్పూ చేయని తనను తీహార్ జైలుకు పంపిన వారికి ఎన్నికల్లో గెలుపుతో సమాధానం చెబుతానన్నారు. రాష్ట్ర సమస్యల పరిష్కారానికి కొత్త రాజకీయ శక్తి అవసరమని పేర్కొన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టుతో నిజామాబాద్ జిల్లాలో ఒక్క ఎకరానికైనా నీళ్లు వచ్చాయా? అని ప్రశ్నించారు. దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన వారిని నిలదీసేందుకు బీఆర్ఎస్ ఎందుకు వెనక్కి తగ్గుతోందని ప్రశ్నించారు. తాను నిప్పులాంటి నిజామాబాద్ బిడ్డనని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రక్షణ సేన అభ్యర్థులను ఆదరించి గెలిపించాలని ప్రజలను కోరారు.

# రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు ఫైర్

**మొదటి పేజీ తరువాయి...**

గొడ్డలిపెట్టు అని ఆయన విమర్శించారు. ఈ మేరకు సోమవారం సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఆయన తన నిరసనను వ్యక్తం చేశారు. వరద నీరు లేకున్నా, ఎటువంటి కేటాయింపులు లేకుండానే కృష్ణా బేసిన్ వెలుపలి ప్రాంతాలకు ఏపీ ప్రభుత్వం వెలిగొండ ద్వారా నీటిని యథేచ్ఛగా తరలిస్తోందని హరీశ్ రావు ఆక్షేపించారు. ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో సాగునీటి ఎద్దడి ఏర్పడి భీమా, కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి ప్రాజెక్టులు ఎండిపోతుంటే, ఏపీ మాత్రం నిబంధనలకు విరుద్ధంగా నీటిని తరలించుకుపోవడం తెలంగాణ రైతాంగ హక్కులపై దాడి చేయడమేనని మండిపడ్డారు.ఇప్పటికే మల్యాల, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు ద్వారా తెలంగాణ వాటా నీటిని ఏపీ తరలించుకుపోయిందని, ఇప్పుడు వెలిగొండ వంతు వచ్చిందని ఆయన పేర్కొన్నారు. పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ ప్రాంత ఆయకట్టుకు నీరందించడంలో విఫలమైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ఏపీ చర్యలపై ఎందుకు మౌనం వహిస్తోందని ప్రశ్నించారు. ఇది ఏపీకి పరోక్షంగా సహకరించడమేనని ఆరోపించారు. నీటి వినియోగాన్ని పర్యవేక్షించాల్సిన కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) సైతం నిర్లిప్తంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఈ వివాదంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తక్షణమే జోక్యం చేసుకోవాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. కేఆర్ఎంబీపై ఒత్తిడి తీసుకువచ్చి, తెలంగాణలోని కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను నింపేలా చూడాలని, తద్వారా ఆయకట్టుకు నీరందించాలని కోరారు.




# అల్ఫోర్స్ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఘనంగా ప్రారంభం

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 31 (ప్రభాతఉదయం)**

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లి లోని ఆద్యా క్యాంపస్ లో అల్ఫోర్స్ ఆర్టిఫిషియన్ ఇంటెలిజెన్స్ ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టిఫిషియన్ ఇంటెలిజెన్స్ వలన మానవాళికి ఎన్నో లాభాలు ఉంటాయని కావున ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ ద్వారా పనులను వేగవంతం చేయవచ్చని, నిఘా సైతం పెట్టి వ్యక్తుల యొక్క పనిచేసే విధానాన్ని తెలుసుకోవచ్చని ప్రతి ఒక్కరూ దీనిని సరియైన పద్ధతిలో ఉపయోగించుకోవాలని మరియు విజయాలను సొంతం చేసుకోవాలని చెప్పారు. వివిధ రకాల పనులు చాలా త్వరగా పూర్తి చేయవచ్చని ప్రధానంగా సమయాన్ని సైతం వృధా కాకుండా చేసుకుంటామని వారు చెప్పారు. తక్కువ సమయంలో పనులను పూర్తి చేస్తుందన్న ఖర్చు సైతం తక్కువగా ఉంటుందని వారు చెప్పారు. విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ని సరైన పద్ధతిలో ఉపయోగించుకోవాలని వివిధ రకాల విషయాలకు సమాచాన్ని ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ద్వారా సేకరించవచ్చని ,ద్వారా పనులను వేగవంతం చేయవచ్చని ప్రతి ఒక్కరికి దీని మీద అవగాహన ఉండాలని తెలిపారు కళాశాలలో నిర్వహిస్తున్నటువంటి వివిధ పరీక్షలకు సంబంధించినటువంటి విశ్లేషణ ఆర్టిఫిషియన్ ఇంటెలిజెంట్ ద్వారా తెలుసుకోవచ్చని , తెలంగాణ రాష్ట్రంలో అల్ఫోర్స్ విద్యాసంస్థలవారు ప్రథమంగా ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ ని ప్రవేశపెట్టినట్లు హర్షం వ్యక్తం చేశారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు కీలకమైన సమాచారం ఇవ్వడంలో ఆర్టిఫిషియన్ ఇంటెలిజెన్స్ వ్యవహరిస్తుందని తెలుపుతూ ప్రధానంగా ఐఐటి మరియు నీట్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు గొప్ప వరం లాంటిదని అభివర్ణించారు. మన భారతదేశంలో కూడా ప్రతి ఒక్కరు ఆర్టిఫిషియన్ ఇంటెలిజెన్స్ ని చక్కగా ఉపయోగించుకొని అభివృద్ధికి సహకరించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, సాఫ్ట్వేర్ ప్రతినిధులు విష్ణు, ముఖేష్ రెడ్డి, కృష్ణారెడ్డి, సదాచారి, సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.





# యుద్ధం మానవాళిని వెనక్కి నెడుతోంది

**మొదటి పేజీ తరువాయి...**

కొత్త ఆశ, ఉత్సాహాన్ని నింపుతుంది. అంతులేని యుద్ధం నుంచి బయటపడి, యుద్ధానికి ముగింపు పలకాల్సిన సమయం వచ్చింది. మానవాళి సంక్షేమానికి ఇదెంతో అవసరం.' అని మోదీ పుతిన్‌కు స్పష్టం చేశారు.

ఉక్రెయిన్ సమస్యపై ఇంతకుముందు కూడా తామిద్దరం చర్చించుకున్నామని మోదీ ఈ సందర్భంగా గుర్తుచేశారు. భారత్ అన్ని శాంతి ప్రయత్నాలకు మద్దతు ఇస్తుందని, ఇకపైనా అదే కొనసాగుతుందని వెల్లడించారు. ఉక్రెయిన్‌లోని అన్ని సమస్యలకు వీలైనంత త్వరగా శాంతియుత పరిష్కారం లభించాలన్నదే మానవాళి ఆకాంక్ష అని మోదీ పేర్కొన్నారు. 'ఇదే భారత్ సందేశం. గాంధీ, బుద్ధుడు నడిచిన భారత భూమి ఎల్లప్పుడూ శాంతి మార్గాన్నే ప్రబోధిస్తుంది.' అని మోదీ అన్నారు. 2022 లో సమర్‌కండ్‌లో జరిగిన షాంఘై సమిట్ సందర్భంగా కూడా మోదీ 'ఇది యుద్ధాల యుగం కాదు.' అని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

**ఢిల్లీ బ్రిక్స్ సదస్సుకు పుతిన్‌కు ఆహ్వానం**

ఈ భేటీలో మోదీ– రష్యా అధ్యక్షుడిని భారత్‌లో జరగనున్న తదుపరి బ్రిక్స్ సదస్సుకు ఆహ్వానించారు. 'ఈ సెప్టెంబరులో న్యూఢిల్లీలో జరిగే బ్రిక్స్ సదస్సుకు మిమ్మల్ని భారత్‌కు స్వాగతించేందుకు మేము ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. మీ పర్యటన భారత్– రష్యా సంబంధాల్ని మరింత బలోపేతం చేస్తుంది.' అని మోదీ పుతిన్‌తో అన్నారు. దీనికి బదులుగా పుతిన్ కూడా ఇరు దేశాల సంబంధాలపై మోదీ చూపిస్తున్న ప్రత్యేక వ్యక్తిగత శ్రద్ధకు కృతజ్ఞతలు తెలిపారు. భారత్– రష్యా సంబంధాలు మరింత బలపడుతున్నాయని పేర్కొన్నారు.

**భారత్- రష్యా సంబంధాలపై చర్చ**

ఇక భారత్‌కు రష్యా రక్షణ, ఇంధన రంగాల్లో కీలక వ్యూహాత్మక భాగస్వామిగా కొనసాగుతోంది. తాజా భేటీలో ఇరువురు నేతలు ద్వైపాక్షిక సహకారంతో పాటు అంతర్జాతీయ పరిణామాలు, ప్రాంతీయ పరిస్థితులపైనా చర్చించినట్లు సమాచారం. 2025 డిసెంబరులో పుతిన్, భారత పర్యటన సందర్భంగా జరిగిన భారత్– రష్యా వార్షిక సదస్సులో 16 అవగాహనా ఒప్పందాలు సహా మొత్తం 21 ప్రకటనలు వచ్చాయి. ఇప్పటివరకు రెండు దేశాల మధ్య 23 వార్షిక సదస్సులు జరిగాయి.

ఇటీవల ఉజ్బెకిస్థాన్ పర్యటనను ముగించుకున్న మోదీ, ఆదివారం రోజు షాంఘై సదస్సు కోసం బిష్కెక్‌కు చేరుకున్నారు. కిర్గిస్థాన్ అధ్యక్షుడు సదిర్ జపరోవ్ ఆహ్వానం మేరకు మోదీ ఈ పర్యటన చేపట్టారు. ఈ సదస్సు సందర్భంగా మోదీ మొదట ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌ను కూడా కలిశారు. ఇరువురు నేతలు ద్వైపాక్షిక సమావేశంలో పాల్గొన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మొదలైన తర్వాత మోదీ, ఇరాన్ అధ్యక్షుడిని కలవడం ఇదే తొలిసారి. సమావేశంలో యుద్ధం ముగింపు సహా హార్మూజ్ జలసంధిలో పరిస్థితులు వంటి కీలక అంశాలపై చర్చించినట్లు తెలిసింది. ఇక షాంఘై సదస్సులో సభ్య దేశాల నేతలు పలు ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలతో పాటు పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేసే దిశగా చర్చించనున్నారు. చైనా, రష్యా, కజకిస్థాన్, కిర్గిస్థాన్, తజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్ కలిసి 2001లో షాంఘై ను ఏర్పాటు చేశాయి. భారత్, పాకిస్థాన్ 2017లో ఇందులో పూర్తి స్థాయి సభ్యులుగా చేరాయి. 2023లో ఇరాన్, 2024లో బెలారస్ కూడా భాగమయ్యాయి.

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఫెర్టిలిటీ సేవలు

**త్వరలో జిల్లాలకు సేవల విస్తరణ**

**ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**

**హైదరాబాద్, ఆగస్ట్31 (ప్రభాత ఉదయం)**

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఫెర్టిలిటీ, ఐవీఎఫ్ సేవల విస్తరణకు చర్యలు చేపడుతున్నట్లు తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ఆయా జిల్లాలకూ దశలవారీగా ఐవీఎఫ్ సేవలు విస్తరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో వైద్యశాఖ అధికారులతో మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు. ప్రైవేట్ ఫెర్టిలిటీ సెంటర్లలో ఏఆర్‌టీ, సరోగసీ చట్టాల అమలుపై కఠిన నిఘా ఉంచుతున్నట్లు స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించే సెంటర్లను ఉపేక్షించబోమని హెచ్చరించారు. తెలంగాణలో 477 ఏఆర్‌టీ, సరోగసీ సెంటర్లు రిజిస్ట్రేషన్ చేయించు కున్నట్లు మంత్రి దామోదర వెల్లడించారు. 379 ప్రైవేట్ ఫెర్టిలిటీ సెంటర్లలో తనిఖీలు చేశామని చెప్పారు. 50 చోట్ల డీవియేషన్స్ గుర్తించామని తెలిపారు. 2 సెంటర్ల రిజిస్ట్రేషన్లు రద్దు చేశామని.. 9 సెంటర్ల అనుమతులు తాత్కాలికంగా రద్దు చేశామని చెపకొచ్చారు. ఫెర్టిలిటీ సేవల పేరుతో రోగులపై అనవసర ఆర్థిక భారం వద్దని అన్నారు. గాంధీ, పేట్లబురుజు ప్రభుత్వ ఐవీఎఫ్ సెంటర్ల పనితీరుపై మంత్రి సమీక్షించారు. రెండు ప్రభుత్వ ఐవీఎఫ్ సెంటర్లలో 39,802 మందికి ఫెర్టిలిటీ సేవలు అందిస్తున్నట్లు మంత్రి దామోదర తెలిపారు. 545 ఐవీఎఫ్ కేసులు, 521 ఐయూఐ ప్రక్రియలు పూర్తి చేసినట్లు వివరించారు. పీసీపీఎన్‌డీటీ చట్టం అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ నుంచి జులై మధ్యలో హాస్పిటళ్లు, స్కానింగ్ సెంటర్లలో 2,600 తనిఖీలు నిర్వహించామని తెలిపారు. లింగ నిర్ధారణకు పాల్పడే కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచామని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.

# తెలంగాణలో రైల్వేల అభివృద్ధికి చర్యలు

**మొదటి పేజీ తరువాయి...**

ఇచ్చిందని ప్రస్తావించారు. మోదీ హయాంలోని పదేళ్లలో 100 కొత్త రైళ్లను తెలంగాణలో అందుబాటులోకి తీసుకువచ్చామని వెల్లడించారు. తెలంగాణలో 42 రైల్వేస్టేషన్లను ఏకకాలంలో అభివృద్ధి చేస్తున్నామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మౌలిక వసతులకు పెద్దపీట వేస్తున్నామని చెప్పుకొచ్చారు. 2014కు ముందు రైల్వేస్టేషన్లు అధ్వానంగా ఉండేవని.. కానీ నేడు మోదీ హయాంలో పరిస్థితి మారిందని తెలిపారు. ప్రయాణికులు భాగస్వాములైతే స్వచ్ఛస్టేషన్లు సాధ్యమవుతాయని వివరించారు. రైల్వేస్టేషన్లు ఎయిర్‌పోర్టు స్థాయిలో ఉండాలన్నదే ప్రధానమంత్రి నరేంద్రమోదీ లక్ష్యమని ఉద్ఘాటించారు. 2014కు ముందు ఉమ్మడి రాష్ట్రంలో రూ.886 కోట్ల రైల్వే బడ్జెట్ ఉంటే 2026–27 బడ్జెట్లో తెలంగాణకే రూ.5454 కోట్లను కేంద్రం కేటాయించిందని కిషన్‌రెడ్డి తెలిపారు. స్వాతంత్యం÷–ర వచ్చినప్పటి నుంచి తెలంగాణలో రైల్వే రంగం నిర్లక్ష్యానికి గురైందని అన్నారు. దేశంలో 7 బు÷–లలెట్ ట్రైన్స్ ప్రవేశపెడితే.. తెలంగాణకు మూడు ఇచ్చామని.. ఇది రైల్వేరంగంలో సువర్ణాధ్యాయమని నొక్కిచెప్పారు. రూ.5 లక్షల కోట్లతో బు÷–లలెట్ ట్రైన్స్ అందుబాటులోకి తీసుకువస్తున్నామని స్పష్టం చేశారు. ప్రమాదాలు జరగకుండా దేశంలోనే తొలిసారిగా కవచ్ ప్రాజెక్ట్‌ను తెలంగాణలో ప్రయోగాత్మకంగా అమలు చేయబోతున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# అంతర్జాతీయ నేరాల నియంత్రణలో ఇంటర్ పోల్ పాత్రపై అవగాహన

**ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇంటర్ పోల్ ( ఇన్నోవేషన్ , టెక్నాలజీ) డాక్టర్ ఎం. మదన్ మోహన్, రిటైర్డ్ ఐపీఎస్ ఒబెరాయ్ తో టిజి పి ఏ లో ప్రత్యేక ఇంటరాక్షన్ సెషన్**





**హైదరాబాద్(బండ్లగూడ) , ఆగస్టు 31(ప్రభాత ఉదయం)**

రాజ్య బహదూర్ వెంకట్రాంరెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీలో ఈ ఉదయం ఇంటర్ పోల్ లో విశేష అనుభవం కలిగిన రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఎం. మదన్ మోహన్ ఒబెరాయ్తో శిక్షణలో ఉన్న పోలీసు అధికారులకు ప్రత్యేక ఇంటరాక్షన్ సెషన్ నిర్వహించారు.

**అంతర్జాతీయ నేరాలపై ఇంటర్ పోల్ పాత్ర..**

ట్రాన్స్‌నేషనల్ నేరాలైన సైబర్ నేరాలు, ఉగ్రవాదం, మానవ అక్రమ రవాణా, డ్రగ్ ట్రాఫికింగ్, ఆర్గనైజ్డ్ క్రైమ్ వంటి నేరాల నియంత్రణలో అంతర్జాతీయ పోలీసు సహకారం ప్రాధాన్యతను ఒబెరాయ్ వివరించారు.

**ఇంటర్ పోల్ -ఎన్ సి బి ల ప్రాధాన్యత**

ఇంటర్ పోల్ సంస్థాగత నిర్మాణం, ముఖ్యంగా నేషనల్ సెంట్రల్ బ్యూరోస్ పాత్రను వివరించారు. భారతదేశంలో సి.బి.ఐ, ఇంటర్ హోల్ కు నేషనల్ సెంట్రల్ బ్యూరో పనిచేస్తూ అంతర్జాతీయ పోలీసు సహకారానికి నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుందని తెలిపారు.

**ఇంటర్ పోల్ నోటీసులపై అవగాహన**

ఎరుపు, పసుపు, నీలం, ఆకుపచ్చ నలుపు, ఆరంజ్ నోటీసుల ఉద్దేశాలు, వాటి ద్వారా నిందితులు,వాంటెడ్ వ్యక్తుల గుర్తింపు, తప్పిపోయిన వ్యక్తుల ఆచూకీ, సమాచారం సేకరణ, హెచ్చరికలు , క్రిమినల్ ఇంటెలిజెన్స్ పరస్పర మార్పిడి వంటి అంశాలను వివరించారు.:::

**ఇంటర్ పోల్ విజన్ 20 30 ట్రస్ట్**

ఇంటర్ పోల్ విజన్ 2030లో "ట్రస్ట్ "కు ఉన్న ప్రాధాన్యతను వివరిస్తూ, సమాచార విశ్వసనీయత, డేటా భద్రత, సాంకేతికత, సంస్థాగత ప్రక్రియలు , అంతర్జాతీయ పోలీసు సహకారమే సమర్థవంతమైన నేర నియంత్రణకు కీలకమని పేర్కొన్నారు.

**శిక్షణార్థుల సందేహాలకు సమాధానాలు**

అంతర్జాతీయ నేరాల దర్యాప్తు, ఇంటెలిజెన్స్ షేరింగ్, సాంకేతిక పరిజ్ఞానం మరియు వివిధ దర్యాప్తు సంస్థల మధ్య సమన్వయంపై శిక్షణార్థులు అడిగిన ప్రశ్నలకు డాక్టర్ ఒబెరాయ్ ఆచరణాత్మక అనుభవాలతో సమాధానాలు అందించారు:::

**ఆధునిక పోలీసింగ్‌కు అంతర్జాతీయ సహకారం కీలకం**

ఆధునిక కాలంలో నేరాలు దేశ సరిహద్దులను దాటి విస్తరిస్తున్న నేపథ్యంలో, అంతర్జాతీయ సమాచార మార్పిడి, సాంకేతిక పరిజ్ఞానం , అంతర్-సంస్థాగత సమన్వయం పోలీసింగ్‌లో కీలకమని ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రొబేషనరీ డి ఎస్ పి లకు అవగతమైంది.ఈ కార్యక్రమం లో అకాడమీ డైరెక్టర్ డి జి పి అభిలాష బిస్త్ ఐపీఎస్, కోర్సు డైరెక్టర్ డాక్టర్ చేతన ఐపీఎస్,కోర్సు కోఆర్డినేటర్ వేమా శ్రీనివాసరెడ్డి అసిస్టెంట్ డైరెక్టర్ ఇతర ఫ్యాకల్టీ సభ్యులు,112 మంది ప్రొబేషనరీ డి ఎస్ పి లు పాల్గొన్నారు.



## వర్షపు నీటి కాలువ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, ఆగస్టు 31 (ప్రభాత ఉదయం)**

శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మహంకాళి నగర్ ఆశా నగర్ హైటెన్షన్ లైన్ రోడ్డు లోని నూతనంగా నిర్మిస్తున్న వర్షపు నీటి కాలువ (బాక్స్ డ్రెన్) నిర్మాణ పనులను ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షపు నీటి కాలువ నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు తెలియచేసారు. అలాగే భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా డ్రైనేజీ నిర్మాణ పనులను ముందస్తు ప్రణాళికతో పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఏఈ సాయి యుగంధర్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, ఖలీమ్, రాహుఫ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.20 లక్షలతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

**కూకట్ పల్లి, ఆగస్టు 31 (ప్రభాత ఉదయం)**



కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని తెనుగు బస్తీలో రూ.20 లక్షల నిధులతో చేపడుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ స్థానికులతో కలిసి పరిశీలించారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో ఈ పనులు కొనసాగుతున్నాయి. గతంలో కార్పొరేటర్ గా ఉన్న సమయంలో పాదయాత్ర చేసినప్పుడు స్థానికుల విజ్ఞప్తి మేరకు రోడ్డు మంజూరు చేయించడం జరిగిందని, అదే సమయంలో డ్రైనేజీ వ్యవస్థను కూడా నూతన పైప్ లైన్ వేయాలని స్థానికులు కోరడంతో ప్రతిపాదనలు తీసుకుని పనులు ప్రారంభించడం జరిగిందని సతీష్ గౌడ్ తెలిపారు. జలమండలి మేనేజర్ హిమజ, స్థానికులతో కలిసి జరుగుతున్న పనుల నాణ్యతను పరిశీలించి, పనులు త్వరగా, నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహేష్ యాదవ్, శ్యామ్ గౌడ్, కంచి కమల్ యాదవ్, సూపర్వైజర్ సాయి, బస్తీ వాసులు పాల్గొన్నారు.




సీఎంసీ కమిషనర్ సృజనకు వినతిపత్రం అందిస్తున్న అంజయ్య నగర్ డివిజన్ నాయకులు అంజనేయులు సాగర్..

## చివరి మజిలీకీ తప్పని నిరీక్షణ!

**అంజయ్యనగర్ స్మశానవాటిక అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలి:ఆంజనేయులు సాగర్**

**శేరిలింగంపల్లి : ఆగస్టు 31, (ప్రభాత ఉదయం)**

నిధులు మంజూరై నెలలు గడుస్తున్నా అంజయ్యనగర్ స్మశానవాటిక అభివృద్ధి పనుల్లో చలనం రాకపోవడంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. "టెండర్ పిలిచేది ఎప్పుడు టెంకాయ కొట్టేది ఎప్పుడు?" అని ప్రశ్నిస్తూ పనులను తక్షణమే ప్రారంభించాలని అంజయ్య నగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ డిమాండ్ చేశారు. అంజయ్య నగర్ కాలనీలోని స్మశానవాటిక ఆధునీకరణ కోసం గతంలో ప్రజావాణిలో సమర్పించిన వినతి మేరకు అధికారులు నిధులు మంజూరు చేశారు. అయితే ఇప్పటివరకు టెండర్ ప్రక్రియను పూర్తి చేయకపోవడంతో పనుల ప్రారంభం నిలిచిపోయింది. ప్రస్తుతం వర్షాకాలం కొనసాగుతుండటంతో మరింత ఆలస్యమైతే నిర్మాణ పనులు చేపడటం తీవ్ర ఇబ్బందికరంగా మారుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సిఎంసి కమిషనర్ సృజనను కలిసి ఆంజనేయులు సాగర్ వినతిపత్రం అందజేశారు. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులను ఆదేశించి టెండర్ ప్రక్రియను వేగవంతం చేసి, పనులు త్వరితగతిన ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ సాగర సంగం అధ్యక్షులు రవి సాగర్‌తో పాటు కాలనీ వాసులు, పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



అంజయ్య నగర్ స్మశాన వాటిక ఫోటో



## పదవి విరమణ చేసిన ఏఆర్ఐ ఏఈఓ రమేష్‌ను సన్మానించిన ఉద్యోగుల కేంద్ర సంఘం ప్రతినిధులు

**రాజేంద్రనగర్, ఆగస్టు 31(ప్రభాత ఉదయం)**



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం లోగల ఏ ఆర్ ఐ లో పనిచేస్తున్న ఏ ఈ ఓ రమేష్ సోమవారం పదవి విరమణ చేశారు. ఉద్యోగుల సంఘం కేంద్ర కన్వీనర్ కొల్లమీది యాదయ్య, ఎస్ కే నజీర్, బిక్షపతి, కృష్ణ, జనార్ధన్, మిత్ర బృందం పదవి విరమణ సందర్భంగా ఎం రమేష్ దంపతులకు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.

## నేడు కిస్మత్ పూర్ సెక్షన్ లో విద్యుత్ సరఫరా లో అంతరాయం

**బండ్లగూడ, ఆగస్టు 31(ప్రభాత ఉదయం)**



కిస్మత్ పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం మంగళవారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ రాజ్ తెలిపారు. సెక్షన్ పరిధిలో మధ్యాహ్నం 03:00 నుండి 03:30 వరకు డిఫెన్స్ కాలనీ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన ఆర్ వి నిర్మాణ్, ట్రంఫ్ విల్లా, సాయిబాబా కాలనీ, డిఫెన్స్ కాలనీ, రామ్ కీ విల్లా, ఖాదర్ ఎన్ఆర్ఐ, అక్షర పాఠశాల పరిసరాలు, సాయంత్రం 04:00 నుండి 04:30 వరకు ధాత్రి ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన శ్రీనివాసం ఎన్‌క్లేవ్, ఓం నగర్, ధాత్రి ఎన్‌క్లేవ్, ఆనంద్ నగర్, శ్రీనివాసం ఎన్‌క్లేవ్, అశోక్ విహార్, సైబర్ శాంతి, పలాసియో విల్లాస్, పూజా కన్స్ట్రక్షన్స్, భవానీ కాలనీ, ఎస్ ఎం ఆధ్య. విల్లాస్, జీకేఆర్ఎస్ అపార్ట్మెంట్ , ఉదయం 11:00 నుండి 11:30 వరకు కిస్మత్‌పూర్ ఫీడర్ పరిధిలో గల ఈ కిస్మత్‌పూర్ గ్రామం, రాఘవేంద్ర కాలనీ, శివ సాయి కాలనీ, బబ్బుమ్మ కాలనీ, మిథ్రి కాలనీ, వినాయక నగర్, మారుతి కాలనీ, ఎస్సీ బస్తీ, శ్రీ కృష్ణ కాలనీ, విల్లా గ్రీన్, ఆద్య విల్లాస్, ఓఎన్ఎక్స్ విల్లాస్, గృహశిపి, గిరిధారి అపార్ట్మెంట్,హనుమాన్ ఆలయం , ప్రభుత్వ పాఠశాల కిస్మత్‌పూర్ , మధ్యాహ్నం 12:30 నుండి 01:00 వరకు రాక్ చర్చ్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన శ్రీ సాయి కాలనీ, ప్రభుత్వ పాఠశాల, రాఘవేంద్ర కాలనీ, ఫైన్ ఆర్ట్స్ కాలనీ. ఎన్ఆర్ఐ టౌన్‌షిప్, రాధా రియాలిటీ, వివేకానంద కాలనీ, యాదాద్రి కాలనీ, ఓం నగర్ కాలనీ, ఎస్ ఎం ఎన్‌క్లేవ్ 1ఒ2, సి ఎల్ విల్లాస్, రాక్ చర్చి, అబ్బం కన్స్ట్రక్షన్స్, గిరిధారి మురారి, గిరిధారి ఆర్ట్స్, గిరిధారి అవిఘ్న ప్రాంతాలలో విద్యుత్ తీగల కు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను నరికివేత , నిర్వహణ కోసం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.



ప్రజల నుండి సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ముబిన్

## ప్రజా సమస్యలు త్వరమే పరిష్కరించడానికి కృషి

**బహదూర్ పుర ఎమ్మెల్యే, రాజేంద్రనగర్ ఎంఐఎం ఇన్చార్జ్ మొహమ్మద్ ముబీన్**

**రాజేంద్రనగర్, ఆగస్టు 31(ప్రభాత ఉదయం)**

ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించడానికి క్షేత్రస్థాయిలో తెలుసుకుంటున్నామని బహదూర్పుర ఎంఐఎం ఎమ్మెల్యే, రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఎంఐఎం పార్టీ ఇంచార్జ్ మహ్మద్ ముబీన్ అన్నారు. సోమవారం ఏఐఎంఐఎం అధ్యక్షుడు , హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సాహెబ్ , పార్టీ ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఒవైసీ సాహెబ్ ఆదేశాల మేరకు బహదూర్‌పురా ఎమ్మెల్యే , రాజేంద్రనగర్ ఇన్‌చార్జ్ మహ్మద్ ముబీన్ సాహెబ్ జలమండలి అధికారులు , పార్టీ కార్యకర్తలతో కలిసి రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని జబల్ నూర్ హసన్ నగర్‌లో పర్యటన నిర్వహించారు.ఈ పర్యటన సందర్భంగా నివాస ప్రాంతం కింద ఉన్న 12-అంగుళాల నీటి పైప్‌లైన్ గత రెండు రోజులుగా నిరంతరం లీక్ అవుతుండటాన్ని ఎమ్మెల్యే ముబిన్ పరిశీలించారు ఈ సమస్యను వెంటనే గమనించిన ఎమ్మెల్యే సాహెబ్, నివాసితులకు మరింత అసౌకర్యం కలగకుండా ఉండేందుకు, వీలైనంత త్వరగా లీకేజీని సరిచేసి, దెబ్బతిన్న పైప్‌లైన్‌ను మార్చాలని జలమండలి అధికారులను ఆదేశించారు. ఈ సమస్యను పరిష్కరించడానికి అవసరమైన చర్యలను తక్షణమే తీసుకుంటామని ఎమ్మెల్యే మోబిన్ హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో మాజీ కార్పొరేటర్ ఆరిఫ్ జైన్, ఎంఐఎం నాయకులు జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో కెపిహెచ్ పి ఐరిస్ బిల్డింగ్‌లో ఘనంగా "షీ డిజైనర్ స్టూడియో గ్రాండ్ ప్రారంభం

**మహిళల అవసరాలకు అనుగుణంగా అత్యాధునిక ఫ్యాషన్, డిజైనర్ వేర్ అందిస్తుంది**

**కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్**

**కూకట్‌పల్లి, ఆగస్టు 31 (ప్రభాత ఉదయం)**



మహిళల అవసరాలకు అనుగుణంగా అత్యాధునిక ఫ్యాషన్, డిజైనర్ వేర్ అందించే "షీ డిజైనర్ స్టూడియో" గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమం సోమవారం కూకట్‌పల్లిలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్, ప్రత్యేక అతిథి బండి లకుమ దేవి ముఖ్య అతిథులుగా హాజరై షీ డిజైనర్ స్టూడియో ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ... మహిళలకు నూతన ఫ్యాషన్‌కు అనుగుణంగా నాణ్యమైన డిజైనర్ దుస్తులు, వస్త్రాలు అందించేందుకు షీ డిజైనర్ స్టూడియో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సంస్థ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపారం విజయవంతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బుల్లి తెర ఫేమ్ ఆర్జే కాజల్, బిగ్‌బాస్ ఫేమ్ సౌజన్య, జబర్దస్త్ ఫేమ్ సత్య, డాన్సర్ నిఖిత, సీరియల్ హీరోయిన్ దివ్యతో పాటు ఇతర సినిమా హీరోయిన్లు, సీరియల్ హీరోయిన్లు, బ్యూటీషియన్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, సీరియల్ నటీనటులు కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ బాబు, గాదే శివ చౌదరి, రామారావు, రమణ, సంధ్య, కల్పన తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ 'ఆరోగ్య భద్రత'కు బిగ్ బూస్ట్ సైబరాబాద్ కమిషనరేట్ లో ఉచిత వైద్య శిబిరం

**విధి నిర్వహణలోని ఒత్తిడిని జయించాలంటే క్రమబద్ధమైన ఆరోగ్య పరీక్షలే శ్రీరామరక్ష ప్రతి ఉద్యోగి హెల్త్ ప్రొఫైల్ హెచ్ఆర్ఎంఎస్‌లో డిజిటలైజేషన్**

**సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ రమేష్ వెల్లడి**

**శేరిలింగంపల్లి : ఆగస్టు 31, (ప్రభాత ఉదయం)**



వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న సి పి డాక్టర్ రమేష్..

అహరహం ప్రజాసేవలో నిమగ్నమయ్యే పోలీసుల సంక్షేమానికి సైబరాబాద్ కమిషనరేట్ అత్యంత ప్రాధాన్యమిస్తోంది. విధి నిర్వహణలో ఎదురయ్యే మానసిక, శారీరక ఒత్తిళ్లను అధిగమించి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలంటే ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ పిలుపునిచ్చారు. సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ తోపాటు గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సైబరాబాద్ సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ సీటీసీ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని సోమవారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ స్వయంగా కంటి పరీక్షలతో పాటు బీపీ పరీక్ష చేయించుకుని, శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలను సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీసుల డిజిటల్ హెల్త్ ప్రొఫైలింగ్ ప్రాధాన్యతను నొక్కి చెప్పారు. పోలీసు సిబ్బంది సమగ్ర ఆరోగ్య వివరాలను 'ఆరోగ్య భద్రత' హెల్త్ ప్రొఫైల్‌లో నమోదు చేసి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని యూనిట్ వైద్యులను ఆదేశించారు. దీనివల్ల అత్యవసర సమయాల్లో వైద్య చరిత్ర సులభంగా అందుబాటులోకి వచ్చి తక్షణ చికిత్స అందించడం సాధ్యమవుతుందన్నారు.శిబిరంలో ఉచితంగా ఎత్తు, బరువు, బీఎంఐ, ఈసీజ, దంత, కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. పిల్లల కోసం ప్రత్యేక ఐ స్క్రీనింగ్ అవసరమైన వారికి ఫిజియోథెరపీ సౌకర్యం కూడా ఏర్పాటు చేయడం జరిగింది. పోలీసు సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులు సాధారణ ప్రజలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆరోగ్యాన్ని సురక్షితంగా ఉంచుకోవాలని సూచించారు.

**సెప్టెంబర్ 5 వరకు శిబిరం:**

ఎస్సీఎస్సీ క్యాంపస్‌లో ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 5 వరకు ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ ఉచిత సేవా కార్యక్రమం అందుబాటులో ఉంటుంది. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ శ్రీమతి అన్నపూర్ణ, ఎస్సి ఎస్సీ సీఇఓ నవీద్, హెడ్‌క్వార్టర్స్ అడిషనల్ డీసీపీ షమీర్, సీటీసీ వైద్యులు డా. సుకుమార్, డా. సరిత తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సైబరాబాద్‌లో ఘనంగా ఐదుగురు పోలీసుల పదవీ విరమణ సన్మానం

## శాఖకు విశిష్ట సేవలు అందించారు: సీపీ డాక్టర్ ఎం. రమేష్

**శేరిలింగంపల్లి : ఆగష్టు 31, (ప్రభాత ఉదయం)**

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో సుదీర్ఘకాలం పాటు సేవలందించి పదవీ విరమణ పొందిన ఐదుగురు పోలీస్ అధికారులకు సోమవారం కమిషనరేట్ ఆడిటోరియంలో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ అధికారులను దుశ్శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పోలీసు శాఖ అభివృద్ధితో పాటు శాంతిభద్రతల పరిరక్షణలో అధికారులు అందించిన సేవలు ఎంతో విలువైనవని సీపీ కొనియాడారు. పదవీ విరమణ పొందిన వారిలో ఎస్ ఐలు ఎం. రవీందర్ రెడ్డి పి. విజయ్ భాస్కర్ రెడ్డి ఫరీద్ ఖాన్, ఏఎస్ఐ టి. కేశవులు, హెజీఏబీ శర్మ ఉన్నారు. కుటుంబ సభ్యుల పాత్ర ప్రశంసనీయం పోలీసులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడంలో కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని సీపీ రమేష్ పేర్కొన్నారు. రిటైర్మెంట్ అనంతరం వచ్చే ఆర్థిక ప్రయోజనాలను జాగ్రత్తగా వినియోగించుకోవాలని సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఖాళీగా ఉండకుండా సామాజిక సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటూ ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ, ఎస్బీ డీసీపీ సుధీంద్ర, హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, అడిషనల్ డీసీపీ షమీర్ తదితరులు పాల్గొన్నారు.



పదవి విరమణ చేసిన ఉద్యోగులతో సీపీ తోపాటు ఇతర పోలీసు అధికారులు..

# గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు.. రిమాండ్‌కు తరలింపు

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు31(ప్రభాత ఉదయం)**




గంజాయి సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను గద్వాల టౌన్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు గద్వాల డీఎస్పీ వై.మొగులయ్య వెల్లడించారు. వారి నుంచి మసుమారు 5.057 కేజీల గంజాయి, ఒక వాహనం, రెండు సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నారు. సోమవారం గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో గద్వాల డీఎస్పీ వై.మొగులయ్య వివరాలు వెల్లడించారు. ఇటిక్యాల మండలం శనిగెపల్లి గ్రామానికి చెందిన బీసన్న, మల్దకల్ మండలం విఠాలపురం గ్రామానికి చెందిన గోకారి అనే ఇద్దరు వ్యక్తులు తమ ఇంట్లో సాగు చేస్తున్న గంజాయిన్ని తీసుకవచ్చి గద్వాలలో సరఫరా చేసేందుకు తీసుక వస్తున్న క్రమంలో ఆదివారం సాయంత్రం గద్వాల టౌన్ ఎస్ఐ కళ్యాణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు మేల చెర్వు చౌరస్తాలో వాహనాల తనిఖీ చేస్తున్న క్రమంలో వారి వద్ద గంజాయి ప్యాకెట్ లు లభించాయి. వారి నుంచి 5.057కేజిల గంజాయి, రెండు సెల్ పోన్ లు, ఒక బైక్ ను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకున్న గద్వాల టౌన్ ఎస్ఐ కల్యాణ్ కుమార్ దర్యాపు చేయగా వీరిద్దరు కలిసి గద్వాల,ఎర్రవల్లి, కొత్తకోట తదితర ప్రాంతాలలో గంజాయి సరఫరా చేస్తున్నారని దర్యాప్తు తేలిందన్నారుఈ సమావేశంలో గద్వాల సీఐ టి.శ్రీను, ఎస్ఐ కళ్యాణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలోని పాన్ డబ్బాలో చోరీ

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు31(ప్రభాత ఉదయం)**



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో పాన్ షాప్ లో చోరీ జరిగిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. గద్వాల పట్టణానికి చెందిన సుదీర్ పాతబస్టాండ్ వైఎస్అర్ చౌరస్తాలో పాన్ డబ్బా ఏర్పాటు చేసుకుని సిగరెట్లు, పాన్ మసాలలతో పాటు, సెల్ పోన్ లు రీచార్జ్ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈక్రమంలో ఆదివారం రాత్రి పాన్ షాప్ ను మూసి వేసి ఇంటికి వెళ్లాడు. సోమవారం వేకువజామున గస్తీ నిర్వహించే గుర్ఖాలు పాన్ షాపు తెరిచి ఉ ఒడటాని గమనించడంతో నిర్వాహకుడు సుదీర్ కు సమాచారం అందించారు. గుర్తు తెలియని వ్యక్తులు పాన్ డబ్బా తాళాలు పగులగొట్టి, పాన్ డబ్బాలో దాచి ఉంచిన రూ.80వేల నగదు, నాలుగు సెల్ పోన్ లు చోరికి పాల్పడటంతో గద్వాల టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. గద్వాల టౌన్ పోలీసులు ఘటన స్థలాని పరిశీలించారు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కళ్యాణ్ కుమార్ తెలిపారు.




# అధికారికంగా విముక్తి జాతుల దినోత్సవం నిర్వహణ

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు31 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 33 జిల్లాల్లోని కలెక్టర్ కార్యాలయాల్లో అధికారికంగా విముక్తి జాతుల దినోత్సవాన్ని నిర్వహించింది. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి కలెక్టర్ రిజ్వాన్ పాషా అధ్యక్షత వహించగా, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.సంచార జాతుల సంఘం జిల్లా ఇంచార్జ్ బొప్పల శ్రీనివాస్ మాట్లాడుతూ... సంచార జాతుల పిల్లలకు ఆశ్రమ పాఠశాలలు, విద్యా సంస్థల్లో ప్రత్యేకంగా 10 శాతం సీట్లు, స్కాలర్‌షిప్‌లు, ప్రత్యేక స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గుర్తించిన 51 డీఎన్‌టీ కులాలకు వెంటనే డీఎన్‌టీ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని, విద్య, ఉద్యోగ రంగాల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.సంచార జాతుల యువతకు నైపుణ్య శిక్షణ, స్వయం ఉపాధికి రుణాలు, మహిళలకు ఉపాధి శిక్షణ, కమ్యూనిటీ భవనాలు, ప్రత్యేక స్మశానవాటికలు, ఇళు లేని వారికి గృహాలు, ఎంబీసీ కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందించాలని సమావేశంలో డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్, బీసీ సంక్షేమ శాఖ అధికారులు డిమాండ్లపై సానుకూలంగా స్పందించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంచార జాతుల సంఘం జిల్లా అధ్యక్షుడు బొప్పల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రమేష్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.






# దాసరిపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉచిత స్కూల్ యూనిఫామ్‌ల పంపిణీ

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు31 (ప్రభాత ఉదయం)**

మల్దకల్ మండలం దాసరిపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో సోమవారం గ్రామ సర్పంచ్ వెంకటేష్ విద్యార్థులకు ఉచిత స్కూల్ యూనిఫామ్‌లను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... విద్యార్థుల విద్యాభివృద్ధికి, వారి ప్రగతికి గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, పాఠశాల అభివృద్ధికి అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు , పాల్గొన్నారు.



# నూతన గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్న వాల్మీకి సంఘం నాయకులు


**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు31 (ప్రభాత ఉదయం)**

దరూర్ మండలం వామన్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇంటి గృహప్రవేశ వేడుకల్లో గద్వాల వాల్మీకి తాలూకా ప్రెసిడెంట్ ఆంజనేయులు, కాంగ్రెస్ యూత్ నాయకులు పార్చర్ల ఆంజనేయులు , నాగర్ దొడ్డి రమేష్ హాజరయ్యారు. వేడుకకు విచ్చేసిన నాయకులు నూతన గృహాన్ని సందర్శించి, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం గృహ యజమానికి, వారి కుటుంబ సభ్యులకు శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు , ఆశీస్సులు అందజేశారు.

# అసంపూర్తి కాలువలో నిర్మాణంతో రైతుల అవస్థలు

## లీకేజీ కాలువలతో నీట మునిగిన పంటలు

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు31 (ప్రభాత ఉదయం)**




నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన 99ప్యాకేజీ కాలువల నిర్మాణం అసంపూర్తిగా ఉండటంతో రైతులు అవస్థలు పడుతున్నారు. ధరూర్ మండలం నెట్టెంపాడు నుంచి గద్వాల మండలం కొండపల్లి, పూడూరు, ఇటిక్యాల మండలం వరకు సాగు నీరందించేందుకు నిర్మించిన 99ప్యాకేజి కాలువ అసంపూర్తిగా ఉండటంతో పలు చోట్ల కాలువ కోతకు గురవుతోంది. 99ప్యాకేజీ కాలువకు నీటిని విడుదల చేయడంతో కొండపల్లి గ్రామ శివారులో కాలువల నుంచి సాగు నీరు పంట పొలాలకు చేరింది. దీంతో గువ్వల రంగన్న, ఆర్. డోలు రాముడు మరికొంత మంది రైతులకు చెందిన మిరప ఇతర పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పంటను నమ్ముకుని రైతులు ఇప్పటికే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, కూలీల కోసం పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టారు. పంట చేతికొచ్చే సమయంలో కాలువ నీటితో తోటలు దెబ్బతినడంతో పెట్టుబడులు సైతం తిరిగి వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. పంట నష్టంతో కుటుంబ పోషణ, అప్పుల చెల్లింపులపై ఆందోళన చెందుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.కాలువ నిర్మాణ పనులను పూర్తి స్థాయిలో పూర్తి చేసి, లీకేజీలు లేకుండా పరిశీలించిన అనంతరం నీటిని విడుదల చేయాల్సి ఉండగా ముందుగానే నీటిని విడుదల చేయడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి కాలువ పరిస్థితిని, దెబ్బతిన్న పంటలను పరిశీలించాలని కోరుతున్నారు. పంట నష్టాన్ని అధికారులు అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించి, బాధిత రైతులకు తగిన నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే కాలువ పనులను నాణ్యతతో పూర్తిచేసి, భవిష్యత్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# పుట్‌పాత్‌లు కబ్జా చేసుకో... దర్జాగా కిరాయిలు ఇచ్చుకో

## జిల్లా కేంద్రంలో పుట్ పాత్ దందా.. స్థలాలు అక్రమించుకుని డబ్బాలు ఏర్పాటు

## డబ్బాలను కిరాయిలు ఇస్తున్న వైనం..ఒక్కో డబ్బా నుంచి రూ.4-6వేల వరకు వసూల్

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు31 (ప్రభాత ఉదయం)**



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో మున్సిపాలిటి స్థలాలు, పుట్ పాత్ లు అక్రమించుకుని అక్రమ దందాకు తెరలేపారు. జిల్లా కలెక్టరేట్ సమీపంలో మున్సిపాలిటీకి చెందిన విలువైన స్థలాన్ని కొందరు అక్రమార్కులు కబ్జా చేసి, అందులో రేకుల డబ్బాలు ఏర్పాటు చేశారు. ఉపాధి కోసం వచ్చే చిన్న వ్యాపారులకు ఈ డబ్బాలను అద్దెలకు ఇస్తూ నెలకు భారీగా అక్రమ సంపాదనకు అలవాటు పడ్డారు. అధికారుల కళ్ల ముందే ఈ అక్రమ వ్యాపారం సాగుతున్నా పట్టించుకోకపోవడం శోచనీయం. ఫుట్‌పాత్‌లు , రహదారుల పక్కన ఉన్న స్థలాలు ఆక్రమణకు గురికావడంతో బాటసారులు, వాహనదారులు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలినడకన వెళ్లేందుకు స్థలం లేక ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి, పేదల వద్ద అద్దెలు వసూలు చేస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్. ఇటీవల కృష్ణవేణి చౌరస్తా, భీంనగర్ లో వెలసిన అక్రమ డబ్బాలను తొలగించిన మున్సిపల్ అధికారులు పట్టణంలో అనేక ప్రాంతాలలో డబ్బాలను కూడా తొలగించే విధంగా గద్వాల మున్సిపల్ కౌన్సిల్ తీర్మాణం చేయాలని కోరారు. డబ్బాలు వేసి కిరాయిలకు ఇచ్చి అక్రమార్జనకు పాల్పడుతున్న అక్రమార్కులు నెలనెలా వస్తున్న కిరాయిలతో కడుపు నిండుతోంది కాని కష్టం చేస్తున్న చిరు వ్యాపారుల పొట్టలు మాత్రం నిండటంలేదు.

# ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

బీజేపీ ఆధ్వర్యంలో రాజీవ్‌చౌక్‌లో నిరాహార దీక్ష

విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం వద్దు

పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని బీజేపీ డిమాండ్

రూ.15 వేల కోట్ల ఫీజు బకాయిలు చెల్లించాలి

ప్రభుత్వ తీరుకు నిరసనగా బీజేపీ నిరాహార దీక్ష

స్కాలర్‌షిప్‌లు విడుదల చేసే వరకు పోరాటం ఆగదు

వనపర్తిలో బీజేపీ--బీజేవైఎం నిరసన

ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రభుత్వానికి బీజేపీ హెచ్చరిక

బకాయిలు విడుదల చేయకుంటే అసెంబ్లీ ముట్టడి: బొక్క బాల్‌రెడ్డి

పెండింగ్‌లో ఉన్న రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి

విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం:

బీజేపీ జిల్లా ఇన్‌చార్జ్ బొక్క బాల్‌రెడ్డి

**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 31(ప్రభాత ఉదయం)**

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ, బీజేవైఎం ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్‌లో ఒకరోజు నిరసన కార్యక్రమం, నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వనపర్తి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు అరవింద్ పాల్గొన్నారు. బీజేపీ జిల్లా ఇన్‌చార్జ్ బొక్క బాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై దీక్షకు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా బొక్క బాల్‌రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.15 వేల కోట్ల ఫీజు




రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు సకాలంలో అందకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.కాలేజీల్లో విద్యార్థుల సర్టిఫికెట్లు నిలిచిపోవడం వల్ల ఉన్నత విద్యను కొనసాగించేందుకు, ఉద్యోగ అవకాశాలను పొందేందుకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులపై ఆర్థిక భారం మరింత పెరుగుతోందని పేర్కొన్నారు.విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి భారీ ఉద్యమాలు చేపడతామని, అవసరమైతే తెలంగాణ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని బొక్క బాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

**ప్రైవేట్ కళాశాలల లెక్చరర్ల సంఘం మద్దతు**

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలనే డిమాండ్‌తో బీజేపీ నిర్వహిస్తున్న పోరాటానికి ప్రైవేట్ జూనియర్, డిగ్రీ కళాశాలల లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు మద్దతు తెలిపారు. వినోద్ కుమార్, రమేష్ రెడ్డి, లక్ష్మారెడ్డి, మల్లికార్జున్, అమరేందర్, రాజేష్, సైదులు, రవి, విజయకుమార్ తదితరులు దీక్షకు మద్దతు ప్రకటించారు.గత మూడు నెలలుగా బీజేపీ విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై, ముఖ్యంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం నిరంతరం పోరాటం చేస్తోందని అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. విద్యార్థుల పక్షాన రాజకీయాలకు అతీతంగా బీజేపీ చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి వివిధ ప్రజా సంఘాలు, వివిధ మండలాల నుంచి బీజేపీ మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, విద్యార్థినులు రాజకీయాలకు అతీతంగా మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సబిరెడ్డి వెంకటరెడ్డి, మున్నూరు రవీందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీశైలం, బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు అనుజ్ఞా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు పెద్దిరాజు, శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి కృష్ణ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, జిల్లా అధికార ప్రతినిధి కంచ ఆంజనేయులు, రాష్ట్ర మహిళా మోర్చా సభ్యురాలు అలివేల, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొమ్ము శ్రీనివాసులు, ఎస్సీ మోర్చా అధ్యక్షులు గంధం ప్రవీణ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు కవిత, కిసాన్ మోర్చా అధ్యక్షులు అరవింద్ రెడ్డి, మైనార్టీ మోర్చా నాయకులు కలీల్, విద్యార్థులు, విద్యార్థినులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అలంపూర్ జోగులాంబ, బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాల్లో

# మంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేక పూజలు


శ్రీ జోగులాంబ అమ్మవారికి కుంకుమార్చన చేస్తున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి


శ్రీ జోగులాంబ అమ్మవారికి కుంకుమార్చన చేస్తున్న ఎంపి డీకే అరుణ



కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న ఆలయ అధికారులు


ఎంపీ డీకే అరుణకు జ్ఞాపికను అందజేస్తున్న ఆలయ అధికారులు

**గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు31 (ప్రభాత ఉదయం)**

కేంద్ర బొగ్గు, గనుల శాఖల మంత్రి కిషన్ రెడ్డి సోమవారం ఆలంపూర్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం రాత్రి హరిత హోటల్లో బస చేసిన కేంద్ర మంత్రి ఉదయం మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణతో కలిసి మొదట బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్నారు. ఆలయ అధికారులు, పూజారులు పూర్ణకుంభంతో, మేళతాళాలతో ముఖ్య అతిథులకు ఘనంగా స్వాగతం పలికారు. మొదట వినాయకుని పూజల్లో పాల్గొన్న అతిథులు తర్వాత స్వామి వారికి అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం సమీపంలోని జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పరిసరాల్లో కేంద్ర మంత్రి ఇతర అతిథులతో కలిసి మొక్కను నాటారు. ఆలయ అధికారులు, పూజారులు అతిథులకు స్వామి,అమ్మవారి చిత్రపటాలను, ప్రసాదాలను అందజేసి వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం ఆలయ అధికారులు క్షేత్ర విశిష్టతను అతిథులకు వివరించారు. ఆలయం నుంచి తిరిగి హరిత హోటల్ కు చేరుకున్న అతిథులకు జిల్లాకు చెందిన పలు రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల నేతలు, పలువురు రైతులు, ప్రజలు వివిధ సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. అక్కడి నుంచి జోగులాంబ రైల్వే స్టేషన్ కు బయలుదేరే ముందు మంత్రి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ ఎండి గౌతమి, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, దేవాదాయ శాఖ ఉమ్మడి జిల్లా సహాయ కమిషనర్ శ్రీనివాసరాజు, ఈవో పురంధర్, అదనపు కలెక్టర్ మధుమోహన్, అదనపు ఎస్పీ శంకర్, ఆర్డీవో శ్రీనివాసరావు, భాజపా రాష్ట్ర కార్యదర్శి భరత్ ప్రసాద్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, పలువురు నేతలు, తదితరులు పాల్గొన్నారు


ఆలయం ఆవరణలో మొక్క నాటుతున్న ఎంపీ డీకే అరుణ


ఆలయ ధ్వజస్తంభం కు మొక్కుతున్న ఎంపీడీకే అరుణ



అమ్మవారి ఆలయ ధ్వజస్తంభానికి మొక్కుతున్న కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి


ఆలయం ఆవరణలో మొక్క నటుతున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

# రైల్వే హబ్‌గా గద్వాల జిల్లా అభివృద్ధి


గద్వాల రైల్వే స్టేషన్ ను పరిశీలిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీడీకే అరుణ


రైల్వే స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి


రైల్వే స్టేషన్ లో పర్యటిస్తున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ డీకే అరుణ, బిజెపి నాయకురాలు స్నిగ్ధ రెడ్డి


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి


కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి పలు అంశాలపై వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

**గద్వాలలో మరో ఆర్‌ఓబి నిర్మాణానికి రూ.66 కోట్ల నిధులు.**

**అమృత్ భారత్ పథకం రూ.42.82 కోట్ల నిధులతో గద్వాల స్టేషన్ అభివృద్ధి.**

**శరవేగంగా గద్వాల రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు.**

**గద్వాల రైల్వే స్టేషన్ శతాబ్ది ఉత్సవాల నిర్వహణకు కృషి:కేంద్ర బొగ్గు, గనుల శాఖల మంత్రి కిషన్ రెడ్డి.**

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు31(ప్రభాత ఉదయం)**

అమృత్ భారత్ పథకం ద్వారా మంజూరైన రూ.42.82 కోట్ల నిధులతో గద్వాల రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని కేంద్ర బొగ్గు, గనుల శాఖల మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.సోమవారం గద్వాల రైల్వే స్టేషన్ లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ, గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, రైల్వే ఉన్నతాధికారులతో కలిసి కేంద్ర మంత్రి పరిశీలించారు. స్టేషన్ కు చేరుకున్న అతిథులకు అధికారులు, పలువురు నేతలు మేళ తాళాలతో, పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా స్టేషన్ అభివృద్ధి పనులపై ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శనను తిలకించారు. ప్లాట్ ఫామ్ పై తిరుగుతూ తుంగభద్ర ఎక్స్ప్రెస్ రైల్లోని ప్రయాణికులకు అభివాదం చేశారు. అలాగే ఫుట్ ఓవర్ బ్రిడ్జి పైనుంచి స్టేషన్ పరిసరాల్లో జరుగుతున్న వివిధ పనులను గమనించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గద్వాల రైల్వే స్టేషన్ లో అమృత్ భారత్ పథకం పనులు పూర్తయితే ప్రస్తుతం రాకపోకలు సాగిస్తున్న రైళ్లకు అదనంగా ఇతర రైళ్ల స్టాపింగ్ కు కృషి చేస్తానన్నారు. స్టేషన్లో ప్లాట్ఫార్మ్ విస్తరణ, పార్కింగ్ అభివృద్ధి, నూతన పరిపాలన భవనం, గద్వాల సంస్థానం సంస్కృతి, చరిత్రను ప్రతిబింబించేలా ముఖద్వారా నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. స్టేషన్ వెనుక వైపు నుంచి కూడా రాకపోకలు సాగించేందుకు ప్రయాణికులకు సౌకర్యంగా మరో టికెట్ కౌంటర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైల్వే హబ్ గా జోగులాంబ గద్వాల జిల్లా అభివృద్ధి చెందుతుందనటంలో అతిశయోక్తి లేదన్నారు. గద్వాల రైల్వే స్టేషన్ ప్రారంభమై వందేళ్లు దాటడంతో అమృత్ భారత్ పనులు పూర్తయ్యాక జిల్లా ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేస్తూ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తానన్నారు. అమృత్ భారత్ పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని 42 రైల్వే స్టేషన్లను ఏకకాలంలో సమాంతరంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. రైల్వేకు సంబంధించి గడిచిన 10 ఏళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేస్తూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వసతులను ప్రయాణికులకు కల్పించడమే లక్ష్యంగా ముందుకెళుతున్నట్లు పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రైల్వేల అభివృద్ధికి అప్పటి ప్రభుత్వాలు ఏడాదికి రూ.886 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం 2025-2026 సంవత్సరానికి రూ.5454 కోట్ల నిధులను ఒక్క తెలంగాణకే కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 2009-2014 సంవత్సరాల మధ్యన కేవలం 87 కిలోమీటర్ల రైల్వే లైన్ పనులు జరిగితే ప్రస్తుతం 888 కిలోమీటర్ల లైనింగ్ పనులు చేపట్టడం గర్వకారణమన్నారు. 21 రైల్వే ప్రాజెక్టులకు రూ.50 వేల కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. గత పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో 520 ఆర్ఓబి, ఆర్యుబి నిర్మాణాలను పూర్తి చేసామని, ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.4883 కోట్ల నిధులతో 118 రైల్వే ఓవర్ బ్రిడ్జి, రైల్వే అండర్ బ్రిడ్జ్ పనులు చేస్తున్నామన్నారు. గద్వాలలో రూ.66 కోట్ల నిధులతో మరో ఆర్ఓబి నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణలో 99 శాతం రైల్వే ట్రాక్స్ ను విద్యుద్దీకరించడం జరిగిందని, 100 కొత్త రైళ్లను ప్రారంభించినట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 174 రైల్వే స్టేషన్లలో ప్రయాణికులకు ఉచితంగా హై స్పీడ్ వైఫై సౌకర్యాన్ని కల్పించామన్నారు. కాజీపేటలో నూతన సాంకేతికతను వినియోగించి భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా రైళ్ల బోగీల తయారీ ప్రాజెక్టును చేపట్టనున్నట్లు తెలిపారు. రైల్వే ప్రమాదాల నివారణకు కేంద్ర ప్రభుత్వం అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తోందని, దేశవ్యాప్తంగా కవచ్ టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చామన్నారు.దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీ ఏడు బుల్లెట్ రైళ్లను ప్రకటిస్తే అందులో తెలంగాణ రాష్ట్రానికే మూడింటిని కేటాయించడం గర్వకారణంగా ఉందన్నారు. వీటిని హైదరాబాదు నుంచి పూణే, చెన్నై, బెంగళూరు ప్రాంతాలకు నడపడంతో రాష్ట్రం గేమ్ చేంజర్ గా మారుతుందని చెప్పారు. హై స్పీడ్ రైల్ ఎలివేటెడ్ క్యారిడార్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, దాంతో వివిధ ప్రాంతాలకు తక్కువ సమయంలోనే ప్రయాణికులు రాకపోకలు సాగించే వెసులుబాటు కలుగుతుందని ఫలితంగా హైదరాబాద్ కు ప్రపంచ వ్యాప్త పెట్టుబడులు పెరుగుతాయని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పేర్కొన్నారు.మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ అలంపూర్ ఆలయాలను మరింత అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేసిందని, ఫలితంగా భక్తుల సంఖ్య కూడా పెరగడంతో క్షేత్ర విశిష్టత ఇనుమడిస్తుందన్నారు.విమానాశ్రయాలను తలపించేలా గద్వాల రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు జరుగుతున్నాయని చెప్పారు. వందేళ్లు పూర్తి చేసుకున్న గద్వాల రైల్వే స్టేషన్ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. గద్వాల రైల్వే స్టేషన్ మీదుగా రాకపోకలు సాగించే పలు రైళ్లకు స్టాపింగ్ లేకపోవడంతో కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి త్వరలోనే అన్ని రైళ్లు ప్రజలకు సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. గద్వాల - డోర్నకల్, మాచర్ల - గద్వాల రైల్వే లైన్ పనులు కూడా త్వరలోనే ప్రారంభమయ్యేలా ప్రయత్నిస్తానన్నారు. డబ్లింగ్ పనులు కూడా పెద్ద ఎత్తున జరుగుతున్నాయని ఈ సందర్భంగా ఎంపీ పేర్కొన్నారు.గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ... గద్వాల సంస్థానాధీశులు ఇక్కడ రైల్వే స్టేషన్ నిర్మాణానికి 100 ఎకరాలకు పైగా స్థలాన్ని కేటాయించడంతో మిగిలిన స్థలంలో భవిష్యత్తులో రైల్వే ప్రాజెక్టులను తీసుకొచ్చి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. గద్వాల పేరు చెప్పగానే మొదట ఇక్కడి చేనేత జరీ చీరలు గుర్తొస్తాయని, రైల్వే కనెక్టివిటీ సౌకర్యాలు మెరుగుపడితే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. గద్వాల జిల్లా కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ అంతర్ రాష్ట్ర సరిహద్దుగా ఉండడంతో కేంద్ర ప్రభుత్వం మరింత అభివృద్ధి చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. రైల్వే స్టేషన్ వెలుపల ఉన్న వాహనాల పార్కింగ్ స్టాండ్ లో ప్రయాణికుల నుంచి అధిక రుసుములను వసూలు చేయడం తగదని, తగ్గించాల్సిందిగా రైల్వే అధికారులను కోరారు. గద్వాల రైల్వే స్టేషన్ లో అన్ని రైళ్ళను ప్రయాణికులు సద్వినియోగం చేసుకునేలా స్టాపింగ్ ఉండాలని, ఆధునికీకరణకు నిధులు కేటాయించిన కేంద్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కేంద్రమంత్రికి అందజేశారు. అలాగే పలువురు ప్రజాసంఘాల నేతలు గద్వాల ప్రాంత అభివృద్ధిని కోరుతూ మంత్రికి వినతి పత్రాలను అందించారు. ఈ పర్యటనలో రైల్వే డిఆర్ఎం సంతోష్ కుమార్ వర్మ, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు, గద్వాల మున్సిపాలిటీ చైర్ పర్సన్ జయలక్ష్మి, వైస్ చైర్మన్ శంకర్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, నేతలు, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608